క్లుప్తంగా

పేదల పాలిట వరం సీఎం సహాయనిధి



జగ్గయ్యపేట అర్బన్: అనారోగ్యంతో బాధపడుతూ కష్టాల్లో ఉన్న పేదల ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆదుకుంటోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను తెలిపారు. జగ్గయ్యపేటలోని తన నివాసంలో నియోజకవర్గంలోని పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే గురువారం పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్ కింద మాచినేనిపాలెం గ్రామానికి చెందిన ప్రసాద్‌కు రూ.1.20లక్షలు, కంభంపాడు గ్రామానికి చెందిన గూడూరు కృష్ణారెడ్డికి రూ.60వేలు, కొణతమాత్మకూరుకు చెందిన అజెండ్ల వేణుబాబుకు రూ. 1.30లక్షలు మంజూరయ్యాయి. ఈమేరకు ఎమ్మెల్యే ఉదయభాను, లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

నాణ్యమైన భోజనం అందించాలి

షేర్‌మహ్మద్‌పేట(జగ్గయ్యపేట):ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులు నాణ్యమైన భోజనమందించాలని ఎంపీడీవో రమేష్‌బాబు సూచించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం వడ్డించే భోజనాన్ని గురువారం ఆయన పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతకు అనుగుణంగా లేకపోవడంతో నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంఈవో చిట్టిబాబు, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు ఉన్నారు.

పబ్లిక్ టాయిలెట్లు ప్రారంభం

నందిగామ టౌన్: స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ నిధులు రూ.19లక్షలతో పట్టణంలోని రైతుబజార్, రామన్నపేటరోడ్డులోని పశువుల ఆస్పత్రి వద్ద ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్లను ఎమ్మెల్యే జగన్‌మోహనరావు గురువారం ప్రారంభించారు. ప్రజల సౌకర్యార్థం పట్టణంలోని రెండు ప్రధాన రహదారులలో మరుగుదొడ్లను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పాకాలపాటి కిరణ్, నాయకులు ఓర్సు జ్వాలా, అచ్చి చిన్నబాబు, కమిషనర్ డాక్టర్ జయరాం పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నందిగామ: పట్టణ మెకానిక్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గ సమావేశం గురువారం స్థానిక పాత బస్టాండ్‌లోని యూనియన్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మెకానిక్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా నీలం వెంకటయ్య, కార్యదర్శిగా పఠాన్ బాజీ, కోశాధికారిగా పులగం చార్లెస్, ఉపాధ్యక్షుడిగా షేక్ ఖాజాలతోపాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

రూ.25.81లక్షల ఆదాయం

తిరుమలగిరి(జగ్గయ్యపేట): వాల్మీకోద్భవ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఆయా షాపులు, హక్కులకు గురువారం వేలం నిర్వహించగా, రూ.25.81లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ ఏసీ దాసరి శ్రీరామవరప్రసాదరావు తెలిపారు. కొండ కిందనున్న 11షాపులకు రూ.16.44 లక్షలు, పూజా సామగ్రి అమ్ముకునే హక్కుకు రూ. 7.44లక్షలు, పొంగలి షెడ్డు నిర్వహణకు రూ.86వేలు, నూతనంగా నిర్మించిన కాఫీ హోటల్ నిర్వహణను రూ.1.15లక్షలకు పాటదారులు కైవసం చేసుకున్నట్లు వివరించారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ ఫణికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు



జగ్గయ్యపేట అర్బన్: స్థానిక పోస్టాఫీస్ వద్ద ఉన్న సీయస్ఐ సెయింట్ థామస్ టౌన్ చర్చిలో గురువారం సెమీక్రిస్మస్, చర్చి ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. సీయస్ఐ టౌన్‌చర్చి ఫాస్టర్, ప్రెస్‌బైటర్ ఇన్‌చార్జ్ ఎస్. పాల్‌రాజు, కృష్ణా, గోదావరి డయోసిస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు పాకలపాటి కనకరాజు, జోసఫ్, ఎవాంజలిస్ట్ దారా విజయలక్ష్మి, చర్చి కమిటీ సభ్యులు జడ్‌సీ. సుందరరావు, దేవరాజు, కనపర్తి ప్రభాకర్, జంగం కుమార్‌బాబు, స్త్రీల మైత్రి ప్రెసిడెంట్ ఆశాపాల్, కార్యదర్శి ఉషాహారిణి పాల్గొన్నారు.

రైతుసంఘం ఆధ్వర్యంలో ర్యాలీ

నందిగామ: పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం ఏపీ రైతుసంఘ జిల్లా మొదటి మహాసభలు నిర్వహించారు. ముందుగా రైతుసంఘం నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. రైతు సంఘం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవిపి ప్రసాద్, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, జిల్లా కార్యదర్శి శంకర్ , ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్రబాబు పాల్గొన్నారు.

ఓటర్లకు అవగాహన

పెనుగంచిప్రోలు: ఈవీఎంల పనితీరుపై స్థానిక డౌన్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం, పాత సినిమాహాల్ సెంటర్ వద్ద అవగాహన సదస్సులు నిర్వహించారు. సర్పంచ్ వేల్పుల పద్మకుమారి చేని కుమారి, కాకాని పద్మ, వీఆర్వోలు లక్ష్మి, బేబి పాల్గొన్నారు.

ప్రజాసేవే పరమావధిగా జగనన్న పాలన

నందిగామ టౌన్: సవాళ్లు, ఆటుపోట్లను ధీటుగా ప్రతిఘటిస్తూ ప్రజాసేవే పరమావధిగా మొక్కవోని విశ్వాసంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కేక్‌ను ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్‌తో కలిసి ఆయన కట్ చేశారు. ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకాలపాటి కిరణ్, వ్యవసాయాభివృద్ధి సంస్థ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి, ఎంపీపీ అరిగెల సుందరమ్మ, నాయకులు చిరుమామిళ్ల చైతన్యకుమార్, గుడివాడ సాంబశివరావు, పాములపాటి రమేష్, ఫాతిమా, చింతీ రవీంద్ర, కరి రవీంద్ర, బండారు వెంకట్రావ్, షేక్ కరిముల్లా, షేక్ ఖాలిక్, కృపారావు, గద్దె రమేష్, దాసు, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏటూరు గ్రామంలో..

చందర్లపాడు మండలం ఏటూరులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఆలపాటి రాము, అర్జున్‌రావు, యడ్లపల్లి శివరామ్ పాల్గొన్నారు.

జగ్గయ్యపేట పట్టణంలో..

జగ్గయ్యపేట అర్బన్: అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే ఇచ్చిన హామీలతోపాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి దేశంలోనే సంచలనం సృష్టించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ కొనియాడారు. జగ్గయ్యపేట పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సామినేని వెంకటకృష్ణప్రసాద్ జగనన్న బర్త్‌డే కేక్‌ను కట్ చేశారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. 15మంది దివ్యాంగులకు వాకర్స్‌ను అందజేశారు.

రైతుబజారు వద్ద..

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాలలో భాగంగా స్థానిక రైతుబజారు వద్ద విమలాభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలాభాను కేక్ కట్ చేశారు.

అయ్యప్ప దీక్షాపరులకు సద్ది ఏర్పాటు..

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా స్థానిక శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయంలో 500మంది అయ్యప్ప మాలధారులకు స్వాములకు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో అన్నదానం(చద్ది) ఏర్పాటు చేశారు. స్వాములు బజారు రాంబాబు, గొల్లపూడి గోపాల కృష్ణ వైఎస్సార్ సీపీ యువనాయకుడు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

కంచికచర్ల మండలంలో..

కంచికచర్ల : వైఎస్సార్‌సీపీ కంచికచర్ల పట్టణ కన్వీనర్ వేమా సురేష్‌బాబు అధ్యక్షతన సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలను గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఎంపీపీ షేక్ మలక్‌బషీర్, మంగునూరు కొండారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు వేమా రోజారమణి, గుగులోతు ఇందిర, మాడుగుల మధుబాబు, ఏఎంసీ వైస్‌చైర్మన్ మాడుగుల శంకర్, సొసైటీ అధ్యక్షుడు కాలవ పెదబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు వేల్పుల శ్రీనివాసరావు, దేవరకొండ గురవయ్య, గుగులోతు శివనాయక్, గద్దల కళ్యాణి, నారిశెటి శ్రీనివాసరావు, వేముల గోపి, ఎం పాండు, దాసరి రాంబాబు, మేకల బాబు, అమర్లపూడి వెంకటరావు, తంగిరాల సృజినికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురంలో..

వీరులపాడు: పెద్దాపురం, జుజ్జూరు, అల్లూరుల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పెద్దాపురంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి, జుజ్జూరులో షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, అల్లూరులో మాజీ సర్పంచ్ కోటేరు సూర్యనారాయణరెడ్డి సీఎం జగన్ బర్త్‌డే కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, పెద్దాపురం సర్పంచ్ నిప్పులపల్లి శాంతమ్మ, వైస్ ఎంపీపీ వేమూరి ఆదాం, సర్పంచ్ బందెల రాణి, నాయకులు బెల్లంకొండ నాగేశ్వరరావు, కుంపటి శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

మాగల్లులో..

నందిగామ: మండలంలోని మాగల్లు సచివాలయంలో సీఎం జగనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ హాజరై కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.

కంచికచర్ల మండల పరిషత్ కార్యాలయంలో..

కంచికచర్ల : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మలక్‌బషీర్ అధ్యక్షతన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి పుట్టినరోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. పెండ్యాలలో ఎంపీపీ వృద్ధులకు పండ్లు, పాలు పంచిపెట్టారు. వైస్ ఎంపీపీ బండి మల్లికార్జునరావు, వైఎస్సార్ సీపీ నాయకులు వేల్పుల శ్రీనివాసరావు, పరిటాల రాము, గుగులోతు శివనాయక్, ఎంపీడీవో కె.శిల్ప, రోజా రమణి, మండల పరిషత్ కార్యాలయ సూపరిండింటెంట్ బాలశంకరరావు, నాయకులు పాల్గొన్నారు.

పెండ్యాలలో..

పెండ్యాలలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. 50కేజీల కేక్‌ను కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. ఎంపీటీసీ సభ్యుడు షేక్ బడేహజరత్, షేక్ పీర్‌సామియా, చాన్‌బహదూర్, షేక్ నిస్సార్, సిద్దిక్, గులాం రసూల్, బూరా, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గండేపల్లిలో..

మండలంలోని గండేపల్లి, కీసర, గొట్టుముక్కల, పరిటాల, మోగులూరు, వేములపల్లి, కొత్తపేట తదితర గ్రామాల్లో సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొని కేక్ కట్ చేశారు.

పెనుగంచిప్రోలు మండలంలో..

పెనుగంచిప్రోలు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సీఎం జగనన్న జన్మదినాన్ని నిర్వహించారు. ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి కేక్ కట్ చేశారు. మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, సొసైటీ అధ్యక్షులు గింజుపల్లి నరసింహారావు, ఆలయ డైరెక్టర్ బెజవాడ శ్రీనివాసరావు, ఏపీవో తిరుపతయ్య, గింజుపల్లి మధు, సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయంలో...

సీఎం జగనన్న జన్మదినాన్ని పురస్కరించుకుని పెనుగంచిప్రోలు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వేల్పుల పద్మకుమారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. పూసల కార్పొరేషన్ డైరక్టర్ చేని కుమారి, ఉపసర్పంచ్ బాడిశ పాపారావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, బత్తుల వెంకటనర్సు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

తిరుపతమ్మ ఆలయం వద్ద...

శ్రీతిరుపతమ్మవారి ఆలయం వద్ద సీఎం జగనన్న జన్మదినం సందర్భంగా ఆలయ కల్యాణ నాయి బ్రాహ్మణులు, చిరువ్యాపారులు ఏర్పాటు చేసిన కేక్‌ను ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్, పార్టీ సీనియర్ నాయకులు వేల్పుల రవికుమార్ కట్ చేశారు. ఆలయ డైరెక్టర్ కొలిపాక రాము, బీసీ నాయకులు అంగజాల కాశీరాజ్, చేని రాంబాబు పాల్గొన్నారు. మండల సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు కాకాని పద్మ ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు.

పోచారంలో...

వత్సవాయి: మండలంలోని పోచారంలో 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ టీచర్స్ ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని నిర్వహించారు. కేక్ కట్ చేశారు. 24ఏళ్లుగా ఏ ముఖ్యమంత్రి పరిష్కరించలేని మా సమస్యను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిష్కరించారంటూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యాయులు వేమూరి శ్రీనివాసరావు, రూబెన్ హెంద్రీ, నరసింహారావు, వెంకయ్య, ఆర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



కంచికచర్లలో కేక్ కట్‌చేస్తున్న వేమా రోజారమణి, ఇందిర ఎమ్మెల్సీ అరుణకుమార్



శేర్‌మహ్మద్‌పేటలో కేక్ కట్ చేస్తున్న విప్ ఉదయభాను



పెనుగంచిప్రోలులో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ గాంధీ, నాగమణి, విద్యార్థులు



పెనుగంచిప్రోలులో కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ పద్మకుమారి, నాయకులు



జగ్గయ్యపేటలో కేక్ కట్ చేస్తున్న సామినేని వెంకటకృష్ణ ప్రసాద్, నాయకులు



కంచికచర్లలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ మలక్‌బషీర్



పెండ్యాలలో కేక్ కట్ చేస్తున్న ఎంపీటీసీ సభ్యుడు బడేహజరత్ , పీర్‌సామియా



శ్రీతిరుపతమ్మవారి ఆలయం వద్ద కేక్ కట్ చేస్తున్న ఆలయ చైర్మన్ శ్రీనివాసరావు, రవికుమార్



పోచారంలో కేక్ కట్‌చేస్తున్న 98 డీఎస్సీ టీచర్లు



మాగల్లులో కేక్ కట్ చేస్తున్న కె.రవిశంకర్



జుజ్జూరులో కేక్ కట్ చేస్తున్న నాయకులు

జగనన్న పథకాలు చరిత్రలో నిలిచేవి



శేర్‌మహ్మద్‌పేటలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న విప్ ఉదయభాను



నందిగామలో విద్యార్థిని తల్లికి ట్యాబ్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



ట్యాబ్‌లు పంపిణీ అనంతరం విద్యార్థులతో ఎంపీపీ గాంధీ, నాగమణి, ఎంపీడీవో హర్షసాయి

ప్రభుత్వ విప్ ఉదయభాను

వత్సవాయి(పెనుగంచిప్రోలు): చరిత్రలో నిలిచిపోయే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. వత్సవాయి జెడ్పీ హైస్కూల్‌లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు గురువారం ఆయన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. అనంతరం సీఎం జగన్ మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా విద్యార్థులు, ప్రజాప్రతినిధులతో కలిసి విప్ ఉదయభాను కేక్ కట్ చేశారు. అనంతరం వత్సవాయికి చెందిన వజ్రాల లక్ష్మికి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.75 వేల చెక్కును ఉదయభాను అందజేశారు. సర్పంచ్ భూక్యా సీతమ్మ, ఎంపీపీ కె.రమాదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు ఏసుపోగు దేవమణి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గుత్తా శంకరరావు, ఉపసర్పంచ్ చంద్రగిరి నాగమణి, గాదెల రామారావు, ఎంఈవో ఎల్ నాగరాజు, చీకటిమళ్ల లక్ష్మి, పండగ శ్రీనివాసరావు, భూక్యా రాజా, వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట మండలంలో..

షేర్‌మహ్మద్‌పేట(జగ్గయ్యపేట):షేర్‌మహ్మద్ పేటలోని జెడ్పీ పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వ విప్ ఉదయభాను ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 4.31లక్షల మంది విద్యార్థులకు రూ. 620 కోట్లతో ఉచితంగా ట్యాబ్‌లు అందించడం ఎంతో గొప్పవిషయమని కొనియాడారు. సీఎం జగనన్న జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పాఠశాల విద్యార్థుల నడుమ ఉదయభాను కేక్ కట్ చేశారు. ఎంపీడీవో రమేష్‌బాబు, ఎంఈవో చిట్టిబాబు, నాయకులు జొన్నబొట్ల కిషోర్, గుర్రం నరసింహారావు, కాకనబోయిన ఆదినారాయణ, దర్శినాల కమలేష్ బాబు, పంగనామాల ప్రభాకర్, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాల్లో వెలుగులు ..

కంచికచర్ల : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంస్కరణలు అమలు చేస్తున్నారని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వతరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం ఆయన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. పదోతరగతి విద్యార్థులకు స్ఫూర్తి స్టడీ మెటీరియల్ అందజేశారు. ఎంపీపీ షేక్ మలక్‌బషీర్, జడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, సర్పంచి వేల్పుల సునీత, వైస్ ఎంపీపీ వేమా సురేష్‌బాబు, వేల్పుల శ్రీనివాసరావు, తహశీల్దార్ శంకరబాబు, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ నాగరాజు, ఎంపీడీవో కె.శిల్ప, ఎంఈవో బాలాజీ, సూపరిండింటెంట్ బాలశంకరరావు పాల్గొన్నారు.

జుజ్జూరులో..

జుజ్జూరు(వీరులపాడు): మండలంలోని జుజ్జూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహనరావు ట్యాబ్‌లను అందజేశారు. ఎంపీపీ కోటేరు లక్ష్మి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జడ్పీటీసీ సభ్యురాలు అమర్లపూడి కీర్తిసౌజన్య, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, సర్పంచ్ రమావత్ కోటి, ఉపసర్పంచ్ పసుపులేటి సాయిబాబు, పీఏసీఎస్ చైర్మన్ పూలా రాంబాబు, వైస్ ఎంపీపీ షేక్ నాగుల్‌మీరా, విద్యాకమిటీ చైర్మన్ కొమ్ము శాంత, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నందిగామ పట్టణంలో..

నందిగామ టౌన్: పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే జగన్‌మోహనరావు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఎంఈవో పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చందర్లపాడులో..

చందర్లపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు మంజూరైన ట్యాబ్‌లకు ఎమ్మెల్యే జగన్‌మోహనరావు గురువారం వారికి పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు.

పెనుగంచిప్రోలు మండలంలో..

కొల్లికూళ్ల(పెనుగంచిప్రోలు): స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో 50 మంది ఎనిమిదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబ్‌లను ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి గురువారం పంపిణీ చేశారు. ఎంపీడీవో హర్షసాయి, సర్పంచ్ జొన్నలగడ్డ కిషోర్, ఎంఈవో రవీంద్ర, హెచ్‌ఎం పాడుగు శ్రీనివాసరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ నంబూరు మాధవరావు, శ్రీతిరుపతమ్మవారి ఆలయ డైరెక్టర్ బెజవాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

క్రైస్తవం ఒక జీవన విధానం



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అరుణకుమార్

నందిగామ టౌన్: క్రైస్తవం అనేది మతం కాదని అదొక జీవన విధానమని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. పట్టణ శివారు పల్లగిరి సమీపంలోని ఆర్ఎస్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో కస్తాల మరియమ్మ జ్ఞాపకార్థం ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ ఆధ్వర్యంలో గురువారం నియోజకవర్గ దైవసేవకుల గ్రాండ్ సెమీక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన 1000మంది దైవసేవకుల కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేశారు. ముందుగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి సెమీ క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ మాట్లాడుతూ అమ్మ ఆకాంక్ష మేరకే తన సోదరుడు జగన్‌మోహనరావు, తాను రాజకీయాల్లోకి వచ్చామని తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ పనులను ప్రారంభిస్తామని చెప్పారు. ఇళ్లులేని దైవ సహాయకులకు త్వరలోనే ఇళ్ల స్థలాలు అందించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం దైవసహాయకులంతా కలసి ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ అరుణకుమార్‌లను గజమాలతో ఘనంగా సత్కరించారు. భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు బొక్కా జార్జిముల్లర్, ఫాస్టర్లు పాల్ శంకర్‌రెడ్డి, హనోక్, వ్యవసాయాభివృద్ధి సంస్థ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి, జీవీ ప్రసాదరావు, పెద్ద సంఖ్యలో దైవసేవకులు పాల్గొన్నారు.

కంచికచర్లలో క్రిస్మస్ వేడుకలు....

కంచికచర్ల : స్థానిక ఇందిరాకాలనీలో గురువారం రాత్రి నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహనరావు పాల్గొని ప్రసంగించారు. క్రీస్తు ఆలోచనలు అందరికీ మార్గదర్శంగా ఉంటాయని పేర్కొన్నారు. సర్పంచి వేల్పుల సునీత, నన్నపనేని నరసింహారావు, వేమా సురేష్‌బాబు, వేమా రోజారమణి, గుగులోతు ఇందిర, మాడుగుల మధుబాబు, మాడుగుల శంకర్, కావాటి రాంబాబు, కావాటి ఆదినారాయణ పాల్గొన్నారు.

ప్రహరీ పనులకు శంకుస్థాపన

చందర్లపాడు(నందిగామ టౌన్): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితోపాటు ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు తెలిపారు. చందర్లపాడు మండలంలోని ముప్పాళ్లలో ఎంపీ నిధులు రూ.40లక్షలతో చేపడుతున్న శ్మశానవాటికల ప్రహరీ గోడల నిర్మాణ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రాంతాలలో శ్మశానవాటికల అభివృద్ధి పనులకు విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ నిధులు మంజూరు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుడేటి నాగమల్లేశ్వరి, నాయకులు రాయల జానకి రామయ్య, నాల్లాని సాయి, బండారుపల్లి కపిల్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల క్యాలెండర్ పంపిణీ

వత్సవాయి(పెనుగంచిప్రోలు): వత్సవాయి మండలం పెద్దమోదుగపల్లి సచివాలయ పరిధిలోని చిన్నమోదుగుపల్లిలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను గురువారం రాత్రి ఆయన గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు, ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించి, ఆయా పథకాల అమలు క్యాలెండర్‌ను పంపిణీ చేశారు. సర్పంచ్ నేలవెల్లి వెంకటప్పయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు నేలవెల్లి వెంకటరమణారావు, సచివాలయ కన్వీనర్‌వెంకటరమణ, సొసైటీ హనుమంతరావు వెంకటరమణారావు, నాయకులు మోదుగు చిన్నప్ప, మెట్టిల నాగేశ్వరరావు, ఏలూరి వెంకట్రామయ్య, వంకయలపాటి మోహనరావు పాల్గొన్నారు.

ముప్పాళ్ల గ్రామంలో..

చందర్లపాడు(నందిగామటౌన్): మండలం ముప్పాళ్లలో నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు గురువారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాల అమలు తేదీలతో కూడిన క్యాలెండర్‌ను పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ నల్లాని రమాదేవి, వైఎస్సార్ సీపీ నాయకులు నల్లాని సాయి, కందుల నాగేశ్వరరావు, బండారుపల్లి కపిల్, నల్లాని అయ్యన్న, నాయకులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

బంగారు ఆభరణాలు చోరీ

నందిగామ: ఆగిఉన్న కారులో చోరీ జరిగిన ఘటన నందిగామ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు విజయవాడలోని ఎన్టీఆర్‌కాలనీకి చెందిన లక్ష్మి, తన కుటుంబసభ్యులతో కలసి గురువారం ఉదయం కారులో హైదరాబాదుకు బయలుదేరారు.మునగచర్ల సమీపంలో హైవే పక్కన ఉన్న ఓ హోటల్ వద్ద టిఫిన్ చేసేందుకు ఆగారు. కారుకు తాళాలు వేయడం మరిచిపోయి హోటల్‌కు వెళ్లారు. తిరిగి వచ్చి చూడగా, కారులోని హ్యాండ్ బ్యాగ్‌లో ఉన్న మూడు కాసుల బంగారు ఆభరణాలు, రూ.30వేల నగదు అపహరణకు గురైనట్లు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ హనీష్ తెలిపారు.

గీతాజయంతి ఉత్సవాలు ప్రారంభం

నందిగామ: పట్టణంలోని రైతుపేట గీతా మందిరంలో గీతాజయంతి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామి వారికి విశేష పూజలు చేశారు. నూతనంగా తయారు చేయించిన ఉత్సవ విగ్రహాలకు సంప్రోక్షణా కార్యక్రమాలు నిర్వహించారు.

రూ. కోటి పంపిణీ

నవాబుపేట(పెనుగంచిప్రోలు): స్థానిక సొసైటీ కార్యాలయంలో డ్వాక్రా గ్రూపులకు మంజూరైన కోటి రూపాయలను డీసీఎంఎస్ డైరెక్టర్ జి. రవికుమార్, పెనుగంచిప్రోలు కేడీసీసీబీ చీఫ్ మేనేజర్ పారుపల్లి దుర్గాప్రసాద్ గురువారం పంపిణీ చేశారు. బత్తుల సత్యనారాయణ, రమేష్, సురేష్, మేనేజర్ సరోజని, బాలాజీ, పీఏఎం రాజారావు, వెలుగు సీసీ రజని పాల్గొన్నారు.